క్లుప్తంగా

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజీనామా


మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

చేగుంట(తూప్రాన్): మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం చేగుంటలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వైఖరితో మనస్తాపం చెంది బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ నియమించకపోవడం, కనీసం మండలశాఖ అధ్యక్షుడిని నియమించుకోలేని ఎమ్మెల్యే గ్రామాల్లో నాయకులను వర్గాలుగా విభజించడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ప్రకటించిన వారిలో మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అలీ, సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి ఉన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకుడికి సన్మానం


వెంకట్‌గోపాల్‌ను సన్మానించిన టీఎన్జీఓల సంఘం నాయకులు

నర్సాపూర్: తెలంగాణ మున్సిపాలిటీ ఎంప్లాయిస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్‌గోపాల్‌ను టీఎన్జీఓల సంఘం నాయకులు సన్మానించారు. సంఘం నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేషాచారి, రాకేశ్ బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్‌గోపాల్ బదిలీపై మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లగా కమిషనర్‌గా పని చేస్తున్న జైత్‌రాం నాయక్ నర్సాపూర్‌కు రానున్నారు.

డ్రైవర్లకు నేత్రవైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): 161వ జాతీయ ప్రధాన రహదారిపై ప్రయాణించే సమయంలో నిబంధనలు పాటించాలని ఎస్ఐ శంకర్, పెద్దశంకరంపేట ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ ఇంజనీర్ రెహమాన్ ఖాన్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం కోలాపల్లి పాత టోల్‌ప్లాజా వద్ద క్యూబ్ హైవేస్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. డ్రైవర్లు, ప్రయాణికులకు నేత్రవైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఎస్ మేనేజర్ మోయినొద్దీన్, పీఆర్ఓ శివ తదితరులున్నారు.

దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు గౌరి పిలుపునిచ్చారు. వెల్దుర్తిలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలన్నారు.

మొక్కల రక్షణకు చర్యలు


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆనంద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): వేసవి కాలం ప్రారంభమైనందున నర్సరీ మొక్కలకు రోజూ రెండు పూటలా నీళ్లు పెట్టాలని ఎంపీడీఓ ఆనంద్ ఆదేశించారు. బుధవారం ఆయన చిలప్‌చెడ్ మండలం ఫైజాబాద్ గ్రామంలో గల నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ నర్సరీలో ఏవైనా ఖాళీ బ్యాగులు ఉంటే వాటిలో విత్తనాలు వేయాలని, మొక్కలు వాడిపోకుండా షేడ్‌నెట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏంపీఓ శరత్‌కుమార్‌రెడ్డి, ఈసీ భగవాన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.


శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్లలో....


రామాయంపేట(మెదక్): శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

ఉత్సాహంగా వసంత పంచమి

జిల్లా వ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా పలు స్కూళ్లలో బుధవారం విద్యార్థులు సరస్వతీమాతకు పూజలు చేశారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సరస్వతీ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.


మనోహరాబాద్(తూప్రాన్): దండుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో..


పెద్దశంకరంపేట(మెదక్): శిశుమందిర్‌లో..


తూప్రాన్: కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..


హవేళిఘణాపూర్(మెదక్): అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకుడు


చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్ ప్రాథమిక పాఠశాలలో ..


మెదక్ మున్సిపాలిటీ: సరస్వతీ శిశుమందిర్‌లో..

చదువుతోనే సమాజంలో గుర్తింపు

ఎస్ఐ రంజిత్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి సూచించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు ఫోన్‌లో అనవర లింకులు ఓపెన్‌చేసి డబ్బులు నష్టపోవద్దని చెప్పారు. విద్యార్థినులకు ఏ సమస్య వచ్చినా 100, షీటీంకు ఫోన్‌చేసి చెప్పాలని సూచించారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ విఠల్, ప్రిన్సిపాల్ వెంకటరామారావు, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రంజిత్‌రెడ్డి

నిందితులను శిక్షించాలని వినతి


ఘటనా స్థలంలో యూనియన్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అంసాన్‌పల్లి విద్యుత్ ఉపకేంద్రంలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఆపరేటర్ నరేశ్‌ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్ యూఈఈయూ–సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఘటన స్థలాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి విద్యుత్ సంస్థ రూ.25లక్షల పరిహారం అందజేయాలని, అన్ని విద్యుత్ కేంద్రాల్లో 4వ ఆర్టిజన్‌తోపాటు, వాచ్ మెన్లను నియమించాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. మెదక్ విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఏఓకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కదారి నాగరాజు, స్వామి, నర్సింలు, యాదగిరి, ఫాసి, భాను, సురేశ్, రాములు, మల్లేశ్, గౌరి శంకర్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేంద్రియ సాగు రైతు అవార్డు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు రామకృష్ణగౌడ్‌కు ఉత్తమ సేంద్రియ వ్యవసాయ రైతు అవార్డు వచ్చినట్లు తునికి కేవీకే(కృషి విజ్ఞాన కేంద్రం) హెడ్, శాస్త్రవేత్త దత్తాత్రేయ నల్కర్, సీనియర్ సైంటిస్ట్ రవికుమార్ బుధవారం తెలిపారు. ఆయన మట్లాడుతూ సూర్యపేట జిల్లా గడ్డిపల్లిలో కేవీకేలో ఐసీఏఆర్ ఆధ్వర్యంలో సేంద్రియసాగు రైతులకు అవార్డులు ఇచ్చినట్లు చెప్పారు. మండలంలోని సేంద్రియ సాగు చేస్తున్న రామకృష్ణగౌడ్‌కు ఉత్తమ సేంద్రియ సాగు రైతుగా అవార్డు వచ్చినట్లు చెప్పారు. అయనకు ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ ఉద్దమ్‌సింగ్ గౌతం, కేవీకే శాస్త్రవేత్తలు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేసినట్లు చెప్పారు


అవార్డు అందుకుంటున్న రామకృష్ణగౌడ్

బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడిగా నరేశ్


నరేశ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడిగా రెడ్డ మైన నరేశ్‌ను ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా చిలుక వెంకటేశం, ప్రగతి ధర్మారం గ్రామశాఖ అధ్యక్షుడిగా పిట్ల శ్రీశైలంను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భూమ కిషన్, కోనాపురం వెంకటి, చింతల శేఖర్, మామిడి సిద్దరాంలు పాల్గొన్నారు.

'భగీరథ' పైప్‌లైన్‌కు మరమ్మతులు


మరమ్మతులు చేపట్టి రోడ్డును శుభ్రం చేసిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్

చిన్నశంకరంపేట(మెదక్): ప్రధాన రహదారి పక్కన పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు అధికారులు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. సోమవారం సాక్షి పత్రికలో వచ్చిన 'మిషన్ భగిరథ పైప్‌లైన్ లీకేజీ' కథనానికి స్పందించిన మిషన్ భగిరథ గ్రిడ్ అధికారులు మరమ్మతులు చేపట్టి లీకేజీని అరికట్టారు.

అదుపు తప్పిన ట్రాక్టర్

నిజాంపేట(మెదక్): చెరకులోడుతో వెళుతున్న ఓ ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. మండల కేంద్రానికి చెందిన ఓ రైతు పొలంలో చెరకును లోడు చేసుకొని ఘడీం చెరువు కట్ట ఎక్కుతున్న క్రమంలో అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న గుంతలోకి దూసుకెళ్లింది.

అధికారుల కోసం ఎదురుచూపు

- ఇబ్బందులు పడ్డ ప్రజలు
- సమయపాలన పాటించాలని ఆవేదన


కార్యాలయం వద్ద నిరీక్షిస్తున్న ప్రజలు

శివ్వంపేట(నర్సాపూర్): స్థానిక కార్యాలయానికి అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజలు, భూముల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు పడిగాపులు పడ్డారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు తహసీల్దార్ శ్రీనివాస్‌చారితో పాటు ఇతర సిబ్బంది కూడా విధులకు హాజరుకాలేదు. రిజిస్ట్రేషన్ కోసం పలువురు స్లాట్ బుక్ చేసుకున్నారు. అందుకు సంబంధించి ధరణి ఆపరేటర్ వివరాలు నమోదు చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోడానికి సాయంత్రం వరకు ఎదురుచూడాల్సి వచ్చిందని చెన్నాపూర్ గ్రామానికి చెందిన రైతు బోలా ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సమయపాలన లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు వాపోయారు. తహసీల్దార్ శ్రీనివాస్‌చారిని వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో భూ సమస్యలపై విచారణకు వెళ్లినట్టు చెప్పారు. ఉప తహసీల్దార్, ఆర్ఐ సెలవులో ఉన్నారని చెప్పారు.

ఆటో వర్కర్లను ఆదుకోవాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న నర్సమ్మ

కొల్చారం(నర్సాపూర్): ఆటో వర్కర్లను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ డిమాండ్ చేశారు. బుధవారం పోతంశెట్టిపల్లి చౌరస్తాలో మండలం ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నర్సమ్మ మాట్లాడుతూ ఆటో వర్కర్స్ కోసం ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ రంగ వ్యతిరేక చట్టాలను తెచ్చి కార్మికులకు నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు అంజయ్య, రాయగిరి, సుధాకర్, నాగరాజు, సమ్మయ్య, మధు, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విటమిన్–ఏ తో దృష్టిలోపం నివారణ


చిన్నారికి ద్రావణం పట్టిస్తున్న శశికళ

కౌడిపల్లి(నర్సాపూర్): పిల్లలందరికీ తప్పనిసరిగా విటమిన్ ఏ ద్రావణం తాగించాలని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మహ్మద్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు వైద్యసిబ్బంది విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో దృష్టిలోపం నివారించడానికి ప్రభుత్వం ఉచితంగా విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేస్తోందని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజమణి, మజీదాబేదం తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా మల్లికార్జునుడి కల్యాణం

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ కాశీగా పేరుగాంచిన మండలంలోని భస్వాపూర్ మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా రెండో రోజు బుధవారం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని పూజలు చేశారు. మహిళలు ఒడిబియ్యం పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు పల్లకీసేవ, బోనాలు ఊరేగింపు చేపట్టారు. ఉత్సవాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డితోపాటు పలు పార్టీల నాయకులు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజలు నిర్వహిస్తున్న రాజిరెడ్డి

దర్గాలో మంత్రి ప్రార్థనలు


టేక్మాల్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మంత్రి దామోదర

టేక్మాల్(మెదక్): టేక్మాల్ దర్గా ఉత్సవాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుధవారం దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉర్సును ఘనంగా నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేశ్, మండల కో–ఆప్షన్ సభ్యుడు మజహర్, నాయకులు మల్లారెడ్డి, సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్, పాపయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **125 మందికి వైద్య పరీక్షలు**

రేగోడ్(మెదక్): మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణఖేడ్ నోవా ఆస్పత్రి వైద్యులు దిలీప్‌కుమార్, ఉపాధితి వైద్యసేవలందించారు. 125 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్, కొండాపూర్ మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ తూర్పు మాణయ్య, శంకరప్ప, భస్వరాజ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్ఠ**

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లిలో బీరప్పస్వామి–కామరాతి, అక్కమాంకాళి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ప్రభాకర్ శర్మ, కాశీనాథ్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

◆ **సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి**

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో నిర్వహించే గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని గిరిజన నాయకులు బిక్యానాయక్, సోమ్లానాయక్, చత్రియనాయక్, వాసురామ్ నాయక్ కోరారు. గురువారం పెద్ద తండా నుంచి నార్సింగి వరకు ర్యాలీ నిర్వహించి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

◆ **అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం**

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల గ్రామంలో బుధవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గడ్డం రాజయ్య నివాస గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఇంట్లో ఉన్న బియ్యం, దుస్తులు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. గ్రామస్థుల సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు.

◆ **ఎస్ఐకి సన్మానం**

చేగుంట(తూప్రాన్): బదిలీపై చేగుంటకు వచ్చిన ఎస్ఐ బాలరాజును యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా యువతకు సంబంధించిన పలు అంశాలను ఎస్ఐకి వివరించినట్లు శ్రీకాంత్ తెలిపారు. ఆయన వెంట బలరాం, శ్రీనివాస్, ప్రశాంత్, సురేశ్, పవన్ తదితరులు ఉన్నారు.

◆ **మట్టి తవ్వకాలపై ఫిర్యాదు**

చిన్నశంకరంపేట(మెదక్): అనుమతిలేకుండా మట్టి తవ్వకాలు చేపట్టిన కాంట్రాక్టర్‌పై పోలీస్‌లకు ఫిర్యాదు చేసినట్టు మండల ఇరిగేషన్ ఏఈ ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాక్షి పత్రికలో ''యథేచ్ఛగా మట్టి తవ్వకాలు'' శీర్షికన కథనం రాగా ఇరిగేషన్ అధికారులు కుంటలో మట్టి తవ్వకాలను అడ్డుకుని పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండ చెరువులు, కుంటల్లో మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

◆ **యోగతో ఒత్తిడి దూరం : డా.నరేశ్**

తూప్రాన్: యోగతో ఒత్తిడిని జయించవచ్చని, ఇంకా అనేక ప్రయోజనాలున్నాయని జీవన మంత్ర యోగ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ అల్లి నరేశ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలుర గురుకుల కళాశాలలో యోగపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సూర్య నమస్కారాలు, వివిధ ఆసనాలు, ప్రాణాయామం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏటీపీ రామచంద్రం, ఫిజికల్ డైరెక్టర్ ఆశీర్వాదం పాల్గొన్నారు.

◆ **తూప్రాన్ డీఎస్పీగా వెంకటరెడ్డి**

తూప్రాన్: తూప్రాన్ డీఎస్పీగా సోమ వెంకటరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన యాదగిరిరెడ్డి బదిలీపై డీజీపీ కార్యాలయానికి వెళ్లారు. వెంకటరెడ్డి రాచకొండ సైబర్ క్రైం ఏసీపీగా పని చేశారు.

తిరుమలనాథ ఆలయ చైర్మన్‌గా అక్కపల్లి రాంరెడ్డి


రాంరెడ్డి

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన శ్రీతిరుమలనాథ ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు బుధవారం రాత్రి విలేకరులకు తెలిపారు. గ్రామానికి చెందిన అక్కపల్లి రాంరెడ్డిని చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డైరెక్టర్లుగా బాజ రాంచంద్రం, చాట్లపల్లి ఎల్లగౌడ్, చాడ వెంకటమోహన్ శర్మ, తుమ్మల రమేశ్, కాకి రాజయ్య, పెద్దపైడి రాజిరెడ్డి, వడ్ల లక్ష్మిని ఎన్నుకున్నట్లు రోహిత్‌రావు పేర్కొన్నారు. శ్రీతిరుమలనాథ ఆలయ అభివృద్ధికి నిరంతరం తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన చైర్మన్ రాంరెడ్డి చెప్పారు. డైరెక్టర్‌లు, గ్రామస్తులు తనకు సహకరించాలని కోరారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి


శివకుమార్ (ఫైల్)

చిన్నశంకరంపేట(మెదక్): గుండెపోటుతో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని జంగరాయి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శివకుమార్(39) ఆటో నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆటో గిరాకీ తగ్గింది. దీంతో ఫైనాన్స్ ఎలా కట్టాలో తెలియక దిగులు చెందుతుండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజుల క్రితం అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది మంగళవారం ఇంటికి వచ్చాడని, బుధవారం గుండెపోటుతో మృతి చెందాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.